ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోండి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 29: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మోడల్ క్రీడా పాఠశాలలో వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి హైదరాబాద్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి అంబాజీనాయక్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతిలో ప్రవేశాల కోసం ఎంపిక పోటీలను ఈనెల 6న నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సెప్టెంబర్ 1, 2013 నుంచి సెప్టెంబర్ 1, 2015 వరకు జన్మించి, ఏదైనా పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న వారు అర్హులన్నారు. ప్రవేశాల కోసం వచ్చే విద్యార్థులు పాఠశాల ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్‌కార్డు, అర్హత పత్రాలు, ఫొటోలతో రావాలని సూచించారు.

శిక్షణ కోసం..

జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అధికారి రాజేశ్వర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయని పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ప్రభుత్వ డిగ్రీ పట్టా ఉన్న వారు అర్హులని తెలిపారు. ఈనెల 6వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి మూడు నెలల పాటు ఫౌండేషన్ కోర్సు ద్వారా గ్రూపు 2, 3, 4లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎం మాటలు అహంకరపూరితం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 29: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థాయిని మరిచి, రాజ్యాంగపరంగా చేసిన ప్రమాణాన్ని మరిచి అహంకరపూరితంగా మాట్లాడుతున్నారని రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌ఆచార్య ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవప్రదమైన స్థానంలో ఉన్న వ్యక్తి, పరుష పదజాలంతో మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతిపక్షాలపై రాజకీయపరంగా విమర్శలు చేయాల్సిందని, రెచ్చగొట్టే విధంగా కాదని అన్నారు.

దత్త వెంకటసాయి మందిరంలో భక్తుల సందడి

కుంటాల, ఫిబ్రవరి 29: కల్లూరులోని దత్త వెంకట సాయి ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. వివిధ గ్రామాల నుంచి భక్తులు పాదయాత్రగా ఆలయానికి వచ్చారు. సాయిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

PUBLIC NOTICE

General Public is hereby informed that my client **SMT. PEESARI VASANTHI REDDY, W/o. PEESARI SIVA KRISHNA REDDY,** has entered into an Agreement of Sale with (1) **ABDUL SADIQ, S/o. Abdul Quadir,** (2) **ABDUL IMRAN, S/o. Abdul Sadiq** and (3) **TASLIM BEGUM, W/o. Abdul Sadiq** for the following properties bearing (1) Khata No.461, Admeasuring: Acres 4.29 Guntas in Survey.No:27/1ఆ (2) Khata No.462, Admeasuring: Acres 3.36 Guntas in Survey.No:27/2 ఆ and 28/ఆ and (3) Khata No.381, Admeasuring: Acres 4.06 Guntas in Survey.No:38/ఆ/1 & 38/ఆ/2 all the above lands situated at Tandra Village, Mamada Mandal, Nirmal Division and District from the above said Vendors and paid a substantial amounts. If anybody is/are having any manner of Right, Title, claim, charge, lien, or having any objection, interest in and over the said property they may contact the undersigned with all relevant original documents within 7 days of this publication, failing which my client will conclude the Sale Transaction and no objections will be entertained thereafter.

Sd/-
K. VEDHAMBER REDDY - ADVOCATE
Flat No. 202, Silverline Apartments, Vivekanandapuram, Sainikpuri, Secunderabad -500094.
Mobile: 9885626699.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

'పది' పరీక్షలకు సన్నద్ధం..

- ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఫలితాల సాధనే లక్ష్యం
- ప్రతిరోజూ పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

వెల్మల్ బొప్పారం ఉన్నత పాఠశాలలో సాయంత్రం స్టడీ అవర్స్‌లో విద్యార్థులు

సోన్, ఫిబ్రవరి 29: పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. ఈనెల 18 నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు నిర్మల్, సోన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్తున్నారు. నిర్మల్ మండలంలోని ముజ్గి, వెంగ్వాపేట్, చిట్యాల్, రత్నాపూర్‌కాండ్లీ, మేడిపెల్లి, అనంతపేట్, సోన్ మండల కేంద్రంతో పాటు పాక్‌పట్ల, మాదాపూర్, జాఫ్రాపూర్, సిద్దులకుంట, వెల్మల్ బొప్పారం, లెఫ్ట్ పోచంపాడ్‌లోని గురుకుల పాఠశాలలో సుమారు 884 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో సిలబస్‌ను డిసెంబర్‌లోనే పూర్తి చేసిన ఉపాధ్యాయులు జనవరి నుంచి పునశ్చరణ తరగతులు నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులకు స్టడీ అవర్స్‌ను నిర్వహించి, అత్యధిక జీపీఏ సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో ఇప్పటికే రెండు నెలల పాటు రెండోసారి పునశ్చరణ తరగతులను పూర్తి చేసిన ఉపాధ్యాయులు నేటి (శుక్రవారం) నుంచి ఫ్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించేందుకు సన్నద్ధం చేశారు. ఆయా పాఠశాలల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టనున్నారు. వీరికి ఆత్మస్థైర్యం నింపి పరీక్షలపై భయం తొలిగిపోయేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. మానసిక వైద్య నిపుణులతో అవగాహన సదస్సును నిర్వహించి ఒత్తిడిని దూరం చేసేందుకు ఉపాధ్యాయులు చర్యలు తీసుకున్నారు. గతేడాది నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో ఉండగా, అదే స్ఫూర్తితో ఈ విద్యా సంవత్సరం కూడా ముందుకెళ్తున్నారు. పరీక్షలకు కేవలం 18 రోజుల సమయం మాత్రమే ఉండడంతో సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థిపై దృష్టి పెట్టి వందశాతం ఫలితాలు సాధించేలా కార్యచరణతో ముందుకెళ్తున్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ..

పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించేందుకు ప్రతిరోజు విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో స్టడీ అవర్స్‌ను నిర్వహిస్తున్నాం. ముఖ్యంగా ఇంగ్లిష్, గణితం, సామాన్యశాస్త్రంపై పట్టు సాధించే విధంగా ఆ పాఠాలను బోధించే ఉపాధ్యాయులతో పరీక్షలను నిర్వహించి తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై శ్రద్ధ తీసుకుంటున్నాం. విద్యార్థులకు పరీక్ష రాసే విధానం, చేతిరాతలో తప్పులేకుండా జాగ్రత్తలను వివరిస్తున్నాం.

-ఎన్.విద్యాసాగర్, పీజీహెచ్ఎం, వెల్మల్ బొప్పారం

బాగా చదువుకుంటున్నా..

పరీక్షలకు సమయం దగ్గరపడడంతో ప్రతిరోజూ కష్టపడి చదువుతున్నా. ప్రతిరోజు పరీక్షలు నిర్వహించడం వల్ల పరీక్షలంటే భయం పోయింది. పరీక్షల్లో అత్యధిక జీపీఏ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు మాకు రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో స్టడీ అవర్స్‌ను నిర్వహించడం వల్ల సబ్జెక్టుపై పట్టు సాధించాం. పరీక్షలకు మరో 18 రోజుల సమయం ఉండటం వల్ల ఇంటి వద్ద చదువుకుంటూ ఏమైనా అనుమానాలుంటే ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకుంటున్నాం.

-రాహుల్, విద్యార్థి, పాక్‌పట్ల, సోన్ మండలం

పది జీపీఏ సాధిస్తా..

పదో తరగతి పరీక్షల్లో కచ్చితంగా పది జీపీఏ, సాధించి బాసర ట్రిపుల్‌ఐటీకి ఎంపికవుతాననే నమ్మకం ఉంది. రెండు నెలల నుంచే కష్టపడి చదవడం వల్ల ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న పరీక్షల్లో బాగా మార్కులు వస్తున్నాయి. ఇంకా కష్టపడి చదివి పది జీపీఏ సాధించేందుకు ఉపాధ్యాయులు నన్ను ప్రోత్సహిస్తున్నారు. పరీక్షలకు కొన్ని రోజుల సమయం ఉండడం వల్ల ఒత్తిడికి గురి కాకుండా ఇప్పటినుంచే ప్రణాళికబద్ధంగా చదువుతా. కచ్చితంగా మంచి స్కోర్ సాధిస్తా.

-టీ రక్షిత, వెల్మల్ బొప్పారం

ఇరువర్గాలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

సమస్యను జఠిలం చేసుకోవద్దు

- అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్

దస్తురాబాద్,ఫిబ్రవరి 29: ఓ భూమి విషయంలో సమస్యను జఠిలం చేసుకోవద్దని ఇరు వర్గాలకు అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తాలో ఉన్న వివాదస్పద స్థలాన్ని ఆదివాసీల కమ్యూనిటీ భవనం కోసం కేటాయించాలని ఆదివాసీలు పట్టుబడుతున్నారు. కాగా ఆరేండ్ల క్రితమే హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం భూమి పూజ చేసి, బోర్ కూడా వేశామని దస్తురాబాద్ వర్గం నాయకులు చెబుతున్నారు. ఇరువర్గాల మధ్య ఈ వివాదం రాజుకుంది. అయితే బుధవారం రాత్రి దస్తురాబాద్ భక్తులు బాల హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా గురువారం జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, డీఎస్పీ గంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఇరు వర్గాల వాదనలు విన్నారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. చట్టం ప్రకారం వెళ్లాలని అన్నారు. ఆదివాసీలకు స్థలాన్ని కేటాయిస్తామని చెప్పారు. ఇరువర్గాలు వెళ్లకుండా వివాదస్పద స్థలం వద్ద 145 సెక్షన్ విధించినట్లు, ఆ స్థలం ప్రభుత్వ స్వాధీనంలో ఉంటుందని తెలిపారు. దస్తురాబాద్ ఎస్ఐ ఆధీనంలోకి ఆ భూమిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ స్థలంలోకి ఏ వర్గం వారు వెళ్లినా, చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ మోహన్, తహసీల్దార్ సర్పరాజ్ నవాజ్, ఆర్ఐ గంగన్న, ఎస్ఐ యాసీర్ అరాఫత్, తదితరులున్నారు.

విద్యార్థులను సన్నద్ధం చేయాలి

- డీఈవో రవీందర్ రెడ్డి

కేజీబీవీలో వంటలను పరిశీలిస్తున్న డీఈవో రవీందర్ రెడ్డి

కుంటాల, ఫిబ్రవరి 29: పాఠశాలల్లో శుక్రవారం నుంచి మార్చి 12 వరకు జరగనున్న ప్రీ ఫైనల్ పరీక్షలకు సన్నద్ధం కావాలని డీఈవో రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కల్లూరు కేజీబీవీని గురువారం ఆయన సందర్శించి, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విద్యార్థుల హాజరుశాతంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులతో కాసేపు మాట్లాడి, పలు సూచనలు చేశారు. బోర్డు పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులను అన్ని సబ్జెక్టులలో ప్రణాళిక ప్రకారం సన్నద్ధం చేయాలని సూచించారు. ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో ఉన్న వసతులను పరిశీలించారు. మెడికల్ సెక్షన్‌లో మందులు లేకపోవడంతో ఆయన వెంటనే సమస్యను డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్లారు. సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీదేవి, పాఠశాల ఎస్‌వో సువర్ణ, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

శభాష్ రజిత

- గురుకుల జేఎల్‌కు ఎంపిక

మట్టె రజిత

సోన్, ఫిబ్రవరి 29: ప్రభుత్వం బుధవారం ప్రకటించిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో నిర్మల్ మండలంలోని నీలాయిపేట్ గ్రామానికి చెందిన మట్టె రజిత ఏకకాలంలో రెండు ఉద్యోగాలకు ఎంపికైంది. నీలాయిపేట్ గ్రామానికి చెందిన మట్టె భూమన్న రాజవ్వల కుమార్తె అయిన రజిత లక్ష్మణచాంద మండలానికి చెందిన సుంకరి సుభాష్‌తో వివాహం జరిగింది. పీజీటీ ఫలితాల్లో పోస్టుగ్రాడ్యుయేట్ టీచరు సాధించిన ఆమె మరోసారి జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో కూడా విజయం సాధించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు స్వగ్రామంలో చదవగా, 6 నుంచి 10వ తరగతి వరకు అనంతపేట్‌లో, ఇంటర్ నిర్మల్‌లోని జీఎస్ఆర్, డిగ్రీ చాణక్య కళాశాలలో చదివి, ఎం.ఎ తెలంగాణ యూనివర్శిటీలో బీ ఈడీ పూర్తి చేసుకుంది. ఒకే నెలలో రెండు ఉద్యోగాలు సాధించిన రజితను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు సన్మానం

సన్మానిస్తున్న నాయకులు

ఖానాపూర్, ఫిబ్రవరి 29: పట్టణానికి చెందిన పలువురు నాయకులు, ఉపాధ్యాయులు గురువారం ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఖానాపూర్ మున్సిపల్ రెండో చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణంలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు. పలు కాలనీల నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆలయ సిబ్బంది

భక్తురాలికి బ్యాగును అందజేస్తున్న ఆలయ సిబ్బంది

బాసర, ఫిబ్రవరి 29: బాసర సరస్వతీ అమ్మవారి దర్శనానికి వచ్చిన ఓ భక్తురాలు పోగొట్టుకున్న బంగారు ఆభరణాలను తిరిగి అప్పగించి ఆలయ సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఝాన్సీలక్ష్మి అమ్మవారి దర్శనం కోసం బాసరకు చేరుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారు మూడు తులాల విలువైన బంగారు ఆభరణాలు, రూ. 6వేలతో కూడిన బ్యాగును మర్చిపోయింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న వాగ్దేవి సొసైటీ ఎన్ఎంఆర్ సిబ్బంది, హుండీ కీపర్స్, హోంగార్డు సిబ్బంది ఆ బ్యాగును గమనించి పరిశీలించగా అందులో ఉన్న ఐడీ కార్డుతో భక్తురాలిని గుర్తించారు. ఆ భక్తురాలికి ఆలయ సూపరింటెండెంట్ శివరాజ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ సమాచారం అందించారు. సిబ్బందితో కలిసి భక్తురాలికి బ్యాగును అప్పజెప్పారు.

కన్నాపూర్‌కు శుద్ధజలం ప్లాంటు

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 29: కన్నాపూర్ గ్రామానికి జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ శుద్ధజల ప్లాంటు అందించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి గ్రామంలో పల్లె నిద్ర చేశారు. ఇందులో భాగంగా గ్రామంలో సమస్యలు తెలుసుకుని గ్రామస్తుల కోరిక మేరకు బోర్‌వెల్, వాటర్ ప్లాంటు అందించారు.

నాటుసారా స్వాధీనం

పట్టుబడ్డ నిందితుడితో ఎక్సైజ్ పోలీసులు

పెంబి, ఫిబ్రవరి 29: మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ ఎస్ఐ వసంత్‌రావు ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు చేశారు. మండల కేంద్రంలో నాటుసారా విక్రయిస్తుండగా పెండల భీమేశ్ నుంచి 6 లీటర్ల నాటుసారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం భీమేశ్‌పై కేసు నమోదు చేసి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రభుత్వం నాటుసారాను పూర్తిగా నిషేధించిందన్నారు. ఎవరైనా చట్టానికి విరుద్ధంగా నాటుసారా తయారుచేసిన, విక్రయించినా సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అబ్కారీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని నేడు ధర్నా

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 29: ఆరు నెలలుగా తమకు వేతనాలు చెల్లించడం లేదని, దీనిని నిరసిస్తూ మార్చి 1న హైదరాబాద్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా 104 ఉద్యోగులు పేర్కొన్నారు. ప్రభుత్వం తమకు వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నాకు అనుమతి ఇవ్వాలని కోరుతూ డీఎంహెచ్‌వోకు ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు.

సంక్షేమ పథకాలతో పేదరికాన్ని నిర్మూలించవచ్చు..

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 29 ః సంక్షేమ పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చని డీడబ్ల్యూవో సబితా అన్నారు. గురువారం మహిళా, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బంగారిగూడ నుంచి ఆరుగురు ఆడ పిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం దస్నాపూర్ పోస్ట్ ఆఫీస్‌లో అకౌంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత నిపుణులు నిఖిల్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాల ద్వారా పేదరికం, ఆర్థికలేమిని తొలగించవచ్చన్నారు. ఆడ పిల్లల చదువు, వివాహం, సుకన్య సమృద్ధి పథకం ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి కోటేశ్వర్, మహిళలు పాల్గొన్నారు.

ఎస్ఐకి ఘన సన్మానం

దస్తురాబాద్,ఫిబ్రవరి 29: మండల ఎస్ఐగా యాసిర్ అరాఫత్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గం మల్లేశ్ ఆధ్వర్యంలో నాయకులు ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నాయకులు భూమన్న, గోపాల్, నాగన్న, శ్రీనివాస్, పుల్యా నాయక్, లచ్చన్న, కొమురెల్లి, రంజిత్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

మామడ ఎస్ఐగా..

మామడ, ఫిబ్రవరి 29: మామడ ఎస్ఐగా గురువారం అశోక్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన శ్రీకాంత్ జగిత్యాల జిల్లాకు బదిలీపై వెళ్లగా, నిర్మల్ రూరల్ ఎస్ఐగా పనిచేసిన అశోక్ బదిలీపై మామడకు వచ్చారు. ఆయనకు పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

కనీస వేతనాలు పెంచాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 29: అంగన్‌వాడీలకు కనీస వేతనాలను పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ అన్నారు. నిర్మల్‌లో అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. అంగన్‌వాడీలకు ప్రస్తుతం అందిస్తున్న వేతనాలు సరిపోవడం లేదని, మ్యానిఫెస్టోలో వేతనాలు పెంచుతామని హామీనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పెంచాలని కోరారు. అంగన్‌వాడీలకు రూ. 26వేలు, ఆయాలకు రూ. 18వేలు వేతనాలు పెంచాలని, బకాయిలను వెంటనే చెల్లించాలని, కేంద్రాల్లో మౌలిక సదుపాయలు కల్పించాలని కోరారు. రమాదేవి, శ్రీనివాస్, అర్చన, చంద్రకళ, లావణ్య, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

భైంసాటౌన్, ఫిబ్రవరి 29: భైంసా– నిర్మల్ జాతీయ రహదారిపై మాటేగాం సమీపంలో గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను 108 వాహనంలో భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. భైంసా నుంచి బైక్(ఎంహెచ్ 26 ఏజీ 5330) పై యువకుడు, మరో బాలుడు వెళ్తుండగా, ఎదురుగా వానల్‌పాడ్ నుంచి వస్తున్న టిప్పర్ ఢీకొంది. దీంతో ఇరువురికి గాయాలయ్యాయి.

రుచితకు బంగారు పతకం

బంగారు పతకంతో రుచిత

దిలావర్‌పూర్. ఫిబ్రవరి 29: మండల కేంద్రానికి చెందిన రుచిత క్రీడల్లో బంగారు పతకం సాధించింది. అస్సాంలోని గౌహతిలో ఈ నెల 26న నిర్వహించిన ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ 2024లో 100 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు పతకం సాధించింది. గ్రామీణ ప్రాంతం నుంచి క్రీడాకారిణి గా ఎదిగిన రుచితను గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

చిన్నారికి అభినందన

చిన్నారిని అభినందిస్తున్న నాయకులు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 29: నిర్మల్ పట్టణంలోని విశ్రాంత సంఘం ఉద్యోగుల భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూచిపూడి అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల గచ్చిబౌలిలో నిర్వహించిన భరతనాట్యంలో పాల్గొని గిన్నిస్‌బుక్‌కు ఎక్కిన చంద్రప్రకాశ్, శృతిల కుమార్తె మాల్వే సంఘ్వినిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంబరి గంగాధర్, గజేందర్‌యాదవ్, మల్లారెడ్డి, పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేదం పాఠశాలలో లీప్ సంవత్సర వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న పాఠశాల నిర్వాహకులు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 29: జిల్లా కేంద్రంలోని వేదం గ్లోబల్ స్కూల్‌లో గురువారం లీప్ ఇయర్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫిబ్రవరి 29 యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ,ఈ రోజు పుట్టిన చిన్నారులను కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కరస్పాండెంట్ భూపాల్, నిర్వాహకులు అద్విత్, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

భైంసాటౌన్, ఫిబ్రవరి, 29 : మండలంలోని మీర్జాపూర్ గ్రామానికి చెందిన యెడ్కె గంగాసాగర బాయి (44) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భైంసా రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. గంగాసాగర బాయి కొడుకు రెండేళ్ల క్రితం చనిపోయాడు. కొడుకు లేని లోకంలో ఉండలేనని, కొంత కాలంగా మానసికంగా వేదన పడుతున్నది. బుధవారం రాత్రి భర్త పనినిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లిపోగానే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్ల ఎస్ఐ తెలిపారు.

పంటల పరిశీలన

పంటను పరిశీలిస్తున్న ఏఈవో

సోన్, ఫిబ్రవరి 29: మండలంలోని కూచన్‌పెల్లి గ్రామ రైతులు సాగు చేసిన నువ్వు పంటను ఏఈవో అంబాజీ గురువారం పరిశీలించారు. నువ్వు పంటలో ఆశించిన చీడ పీడలు, తెగుళ్లను గమనించి నివారణ చర్యలను రైతులకు వివరించారు. నువ్వు పంటను మూడు వారాల నుంచి నెల రోజులకు చేరిన క్రమంలో ఆకు నల్లి పురుగులు, పెనుబంక పురుగులు, తామర పురుగులు ఆశిస్తాయని ఇవి మొక్కల ఆకులు, కొమ్మలు, కాండం వంటి భాగాలపైకి చేరి మొక్కల రసాన్ని పీల్చుతాయి. దీనివల్ల దిగుబడులపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రం తనిఖీ

దిలావర్‌పూర్,